క్లుప్తంగా

క్రీడాకారులను ప్రోత్సహిస్తాం



బ్యాటింగ్ చేస్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

ధర్మారం: రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ధర్మారం మండలం నందిమేడారంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. యువత జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని సూచించారు. అందుకు ప్రభుత్వం ద్వారా అన్నిరకాల సహకారాలు ఉంటాయన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ కోడారి హన్మయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్త నర్సింహులు, నాయకులు చిప్ప మణిశర్మ, జగన్మోహన్‌రెడ్డి, రాజు, అరిగె లింగయ్య, ఉత్తెం రాజయ్య పాల్గొన్నారు.

ఎల్లమ్మతల్లి పట్నాలు

మండలంలోని నర్సింహులపల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లి పట్నాలు, ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం దొంగతుర్తిలోని శ్రీవేంకటేశ్వరాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఎల్లమ్మతల్లి ఉత్సవాలు



పూజలు చేస్తున్న మాజీ మంత్రి ఈశ్వర్

ధర్మారం: మండలంలోని నర్సింహులపల్లిలో నిర్వహిస్తున్న ఎల్లమ్మతల్లి పట్నాలు, ఉత్సవాలలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆయనను సన్మానించింది. సహకార సంఘాల ఫోరం జిల్లా చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ దాడి సదయ్య, ఆవుల ఎల్లయ్య పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి



మొక్క నాటుతున్న డాక్టర్ రమాదేవి

సుల్తానాబాద్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రమాదేవి అన్నారు. బుధవారం ఆస్పత్రిలో పూల మొక్కలు నాటే కార్యక్రమానికి చేపట్టారు. కార్యక్రమంలో డాక్టర్ తనుజ, స్టాఫ్ నర్సులు మంజూ చౌదరి, మేరీ, రాణి సిబ్బంది ఉన్నారు.

పారిశుధ్య పనుల పర్యవేక్షణ



పనులు పరిశీలిస్తున్న డీఎల్‌పీవో శంకర్

మంథని: మండలంలోని లక్కేపూర్, కాకర్లపల్లి, సూరయ్యపల్లి గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ పనులను బుధవారం డీఎల్‌పీవో శంకర్, ఎంపీఈవో ఆరిఫ్ పరిశీలించారు. గ్రామాల్లో వ్యాధులు ప్రబలుతున్నాయని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈక్రమంలో అధికారులు ప్రత్యేక పారిశుధ్య నిర్వాహణపై పలు సూచనలు చేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పరిశీలిస్తున్న సీఐ వెంకటేశ్వర్లు

ముత్తారం: మండలంలోని ఓడేడ్, ముత్తారంలోని పోలింగ్ కేంద్రాలను బుధవారం మంథని సీఐ వెంకటేశ్వర్లు పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మండలంలోని పోలింగ్ కేంద్రాల పరిస్థితులను పరిశీలించారు. లోటుపాట్లను గుర్తించి ముత్తారం ఎస్సై మధుసూదన్‌రావుకు సూచనలు చేశారు. అనంతరం ముత్తారం పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు.

గౌరవ వేతనం కోసం ఎదురుచూపులు

- ఐదునెలలుగా అందని వైనం
- ఆందోళనలో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు



ఆందోళన చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు

సుల్తానాబాద్: మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు పెండింగ్ బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఐదునెలల నుంచి గౌరవ వేతనంతో పాటు పలురకాల బిల్లులు రాక విద్యార్థులకు అప్పులు చేసి వండి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు ఇవ్వకపోవడంతో విద్యార్థులు పస్తులు ఉంచడం ఇష్టం లేక అప్పులు చేసి కడుపునిండా భోజనం పెడుతున్నట్లు నిర్వాహకులు చెప్తున్నారు. ఈనెల 18న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆందోళనకు పిలుపునివ్వడంతో ఎన్నికల కోడ్ వచ్చిందని పోలీసులు ఆందోళన చేయొద్దని చెప్పారు. పెండింగ్ బిల్లులతోపాటు గౌరవ వేతనం వచ్చేలా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

జిల్లాలో కార్మికులు

జిల్లాలోని 544 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 34,021 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి 915 మధ్యాహ్న భోజన కార్మికులు వంట చేసి వండిస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు రోజురోజుకూ ఒత్తిడి పెరుగుతుందే తప్ప జీతాలు పెరగడం లేదని వాపోతున్నారు. పెంచిన వేతనాలు రాకపోగా పెండింగ్ వేతనాలు అలాగే ఉన్నాయని ఆందోళన చెందున్నారు. ఐదునెలల గౌరవ వేతనం, మూడు నెలలుగా మెస్ బిల్లులు, బ్రేక్ ఫాస్ట్‌కు బిల్లులు, కోడిగుడ్లు, గ్యాస్ నిత్యవసర వస్తువులు పెరిగిన ధరలకు అనుగుణంగా చార్జీలు చెల్లించాలి.

పట్టించుకోవడం లేదు



పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి. బకాయిలు సైతం మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు అందించాలి. అధికారులకు ప్రజాప్రతినిధులకు చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదు. మా సమస్య వెంటనే పరిష్కరించాలి.

– లావణ్య, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకురాలు, సుల్తానాబాద్

న్యాయం చేయాలి



పెండింగ్‌లో ఉన్న బిల్లులతోపాటు గౌరవ వేతనం బిల్లులు ఫిబ్రవరి వరకు చెల్లించాలి. పాఠశాలలు పూర్తయ్యే దశకు వచ్చినప్పటికీ బిల్లులు చెల్లించడం లేదు. ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని బిల్లులు చెల్లించి న్యాయం చేయాలి.

– పుసాల రమేశ్, ఏఐటీయూసీ, మధ్యాహ్న భోజన పథకం, జిల్లా కార్యదర్శి

కాంగ్రెస్‌లో చేరిన ఈపీ ఆపరేటర్లు



ఎమ్మెల్యేతో ఈపీ ఆపరేటర్లు

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–2 పరిధిలోని ఓసీపీ–3 ప్రాజెక్టుకు చెందిన ఈపీ ఆపరేటర్లు బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు బొంతల రాజేశ్, మహంకాళిస్వామి ఉన్నారు.

డ్రాఫ్ట్ నోటిఫికేషన్ మేరకు వేతనాలు చెల్లించాలి

రామగుండం: రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న షెడ్యూల్ పరిశ్రమల కార్మికుల వేతనాలను సవరిస్తూ 2024 జనవరిలో డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, తదనుగుణంగా కార్మికుల వేతనాల చెల్లింపునకు కృషి చేయాలని బుధవారం రైల్వే కాంట్రాక్టు కార్మికులు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్‌ను కలిసి వివరించారు. జీవోను సవరించి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారన్నారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, కార్మికులు మహ్మద్ యాసిన్, కృష్ణ, మహేశ్, వినోద్ ఉన్నారు.

ప్లాంట్‌హెడ్‌కు పరామర్శ

పాలకుర్తి: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారం ప్లాంట్‌హెడ్ శ్రీనివాస్‌రెడ్డిని బుధవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పరామర్శించారు. ఇటీవల శ్రీనివాస్‌రెడ్డి తల్లి భారతమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. ఎమ్మెల్యే కేశోరాం స్టాఫ్‌కాలనీలోని శ్రీనివాస్‌రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, కేశోరాం పర్మినెంట్ యూనియన్ అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దాడి మహేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పర్శవేని శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, పోతుల ప్రసాద్ పాల్గొన్నారు.

వైభవంగా రేణుకాఎల్లమ్మ పట్నాలు



నాగవెల్లి పట్నం

జూలపల్లి: మండల కేంద్రంలో కురుమ సంఘం సభ్యులైన గుంటి వారు శ్రీరేణుకాఎల్లమ్మ తల్లి పట్నాలు, బోనాలు వైభవంగా నిర్వహించారు. బుధవారం ఒగ్గు పూజారులు రేణుకా ఎల్లమ్మ తల్లికి నాగవెల్లి పట్నం వేసి బోనాలు సమర్పించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గుంటి ఐలయ్య, వైస్ చైర్మన్ గుంటి శంకర్, రాజమల్లు, అశోక్, వీరేశం, గుంటి ఐలయ్య, పోచాలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

స్కిల్‌డెవలప్‌మెంట్ శిక్షణకు దరఖాస్తు గడువు పెంపు

గోదావరిఖని: ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తు గడువును ఈ నెల 30 వరకు పొడిగించినట్లు ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో ఉచిత శిక్షణకు సంస్థ ఇచ్చిన గడువు ఈనెల15తో ముగిసిందన్నారు. సింగరేణి పరిసర ప్రాంత యువత విజ్ఞప్తి మేరకు ఈ నెలాఖరు వరకు గడువు పెంచినట్లు పేర్కొన్నారు.

22న మంథనిలో బ్లాక్ లెవల్ ఆటల పోటీలు

మంథని: మంథని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో 22న నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో మండల స్థాయిలో బ్లాక్‌లెవల్ ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు జాతీయ యువజన వలంటీర్ కన్నూరి అనిల్ తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, క్రీడలు ఉంటాయని, ఆటల్లో రాణించిన క్రీడాకారులకు బహుమతి అందిస్తారన్నారు. వివరాలకు 99127 83243 నంబర్‌ను సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మృతి

రామగిరి: మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రేండ్ల స్వరూప బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. స్వరూప కొన్నిరోజులుగా అనారోగ్య సమస్యలతో వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈక్రమంలో హార్ట్ స్ట్రోక్‌తో మృతి చెందింది. పీడీ రవూఫ్ ఖాన్, ఇన్‌చార్జి సీడీపీవో స్వరూపరాణి, ఉమ్మడి కమాన్‌పూర్ మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డి, మాజీ సర్పంచ్ గంట పద్మ, మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య నివాళి అర్పించారు.

ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై స్పెషల్ డ్రైవ్

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై బుధవారం మున్సిపల్ కమిషనర్ సీహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధూకర్ సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. స్వీట్‌హౌస్‌లు, బేకరీలు, పచ్చళ్లు, పెరుగు విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగి ఉన్న ప్లాస్టిక్ క్యారీబ్యాగులను సీజ్ చేసి అవగాహన కల్పించారు.

నర్సరీ పరిశీలన

జూలపల్లి: గ్రామాల్లో పెంచుతున్న నర్సరీల్లోని మొక్కలను కాపాడాలని ఎంపీడీవో పద్మజ సూచించారు. మండలంలోని అబ్బాపూర్‌లో పెంచుతున్న గ్రామీణ నర్సరీల్లో మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఆమె వెంట కార్యదర్శి రవి, కారోబార్ పుట్ట మల్లేశం ఉన్నారు.

వర్ధంతి సభల పోస్టర్ ఆవిష్కరణ

రామగుండం: భగత్‌సింగ్ 93వ వర్ధంతి సభను పురస్కరించుకొని బుధవారం పీవైఎల్, పీడీఎస్‌యూ ప్రతినిధులు పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కామ్రేడ్ షాహీద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సభలను 15 నుంచి 30 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షుడు మేర్గు చంద్రయ్య, కొల్లూరి మల్లేశ్, పీవైఎల్ జిల్లా నాయకుడు బొంతు ఆనంద్, పైడిపల్లి రమేశ్, దూలం సతీశ్, నల్లతీగల రమేశ్, తిరుపతి, మహేందర్, బాబు, సాగర్ ఉన్నారు.

విద్యుత్ లైన్ల మార్పునకు అంచనాలు పంపండి

గోదావరిఖనిటౌన్: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని, విద్యుత్ లైన్ల మార్పునకు అంచనాలు పంపాలని ఎమ్మెల్యే పంపిన లేఖను గోదావరిఖని ఎన్‌పీడీసీఎల్ ఏడీఈ కార్యాలయంలో విద్యుత్ అధికారులకు బుధవారం కార్పొరేటర్ ఎండీ ముస్తఫా అందించారు. బీసీ సెల్ అధ్యక్షుడు గట్ల రమేశ్, ఇండ్ల ఓదెలు ఉన్నారు.

విశ్వకర్మ యోజనతో చేతివృత్తుల వారికి రుణాలు

రామగుండం: కేంద్ర ప్రభుత్వం చేతివృత్తుల వారిని ప్రోత్సహిస్తోందని, విశ్వకర్మ యోజన పథకం ద్వారా చేతివృత్తుల వారు రుణాలు పొందే అవకాశం కల్పించిందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేశ్ తెలిపారు. బుధవారం కార్పొరేషన్ 20వ డివిజన్ పరిధిలో బీజేపీ నిర్వహించిన ఓబీసీ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. బీజేపీ రామగుండం జోన్ మండల అధ్యక్షుడు మంద శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షురాలు మాతంగి రేణుక, జనగామ జోన్ మండల అధ్యక్షుడు మామిడి సంపత్, మండల అధ్యక్షుడు అడ్డూరి రాజేశ్, సల్ల వేణురెడ్డి, కొలిపాక విజయలక్ష్మి, దుబ్బాసి లక్ష్మణ్ ఉన్నారు.

వాహనాల తనిఖీ

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్‌లో బుధవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఎన్టీపీసీ ఎస్సై ఉదయ్‌కిరణ్ తన సిబ్బందితో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తనిఖీలు ముమ్మరం చేశామన్నారు.

సభలు, సమావేశాలకు అనుమతి తప్పనిసరి



మాట్లాడుతున్న ఆర్డీవో హనుమానాయక్

మంథని: ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో సభలు, సమావేశాలు, ర్యాలీలపై రాజకీయ పార్టీలు ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆర్డీవో హనుమా నాయక్ తెలిపారు. బుధవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో రాజకీయ పార్టీలు, ఆయా మండలాల తహసీల్దార్లతో సమావేశమయ్యారు. అనుమతి కోసం కనీసం రెండు రోజుల ముందుగానే ఆన్‌లైన్ ద్వారా సువిధా పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతి తహసీల్దార్ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని, ప్రతి బీఎల్‌వో ద్వారా ఓటర్ లిస్టులో అర్హులైన ప్రతీ పౌరుడు ఓటరుగా నమోదు అయ్యేలా చూడాలన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించండి

రామగిరి: ఆర్జీ–3 జీఎం కార్యాలయంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఐఎన్‌టీయూసీ ఆర్జీ–3 డివిజన్ ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం జీఎం ఎన్.సుధాకర్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. మహిళా ఉద్యోగులకు క్రైచ్ ఏర్పాటు, ఆధునిక ఆఫీస్ ఫర్నిచర్, క్యాంటీన్ ఫర్నిచర్, బైక్ పార్కింగ్ షెడ్డు పునరుద్ధరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. నాయకులు మడ్డి రాజ్‌కుమార్, జీఎం కార్యాలయం పిట్ కమిటీ సభ్యులు రవికుమార్, గణేశ్, మల్లిక, బెల్లం జ్యోతి, లావణ్య, వేదశ్రీ పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్రీడాపోటీలు



షీల్డ్ అందజేస్తున్న సివిల్ డీజీఎం పద్మరాజు

రామగిరి: జేఎన్టీయూ కళాశాలలో బీజోన్ స్థాయి క్రీడాపోటీలు కొనసాగుతున్నాయి. లీగ్‌లో జరిగిన రెండు మ్యాచ్‌లలో కరీంనగర్ వాగేశ్వరి జట్టు గెలుపొంది సెమీ ఫైనల్‌కు అర్హత పొందింది. సెమీ ఫైనల్‌లో మంథని జట్టుతో తలపడనుంది. లీగ్ మ్యాచ్‌లలో మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఎంపికైన వారికి ఆర్జీ–3 సివిల్ డీజీఎం పద్మరాజు బహుమతి ప్రదానం చేశారు. సీఎస్ఈ విభాగ అధిపతి రామ్ నరేశ్, డీఈఈ సతీశ్, ఆఫీస్ సూపరింటెండెంట్ రవికుమార్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, సునీల్ పాల్గొన్నారు.

పాఠశాలకు ఫ్యాన్ల బహూకరణ

జూలపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు రెండు ఫ్యాన్లను బహూకరించారు. జూలపల్లికి చెందిన కోడూరి తిరుపతి పిల్లలు వినయ్‌కుమార్, అమూల్య తాము చదువుకున్న పాఠశాలపై అభిమానంతో రెండు ఫ్యాన్లను హెచ్‌ఎం లక్ష్మణ్‌కు అందజేశారు.

కనులపండువగా కల్యాణం



యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయంలో స్వామివారి కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధనగిరి జగన్నాథాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు మధుసూదనాచార్యులు, భానుప్రసాదాచారి కల్యాణం నిర్వహించారు. సింగరేణి ఈఅండ్ఎండీ డైరెక్టర్ సత్యనారాయణ, ఆర్జీ–2 జీఎం సూర్యనారాయణ దంపతులు, ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ దంపతులు, ఎస్ఓటూ జీఎం రవీందర్, డీజీఎం ఎర్రన్న పాల్గొని కల్యాణాన్ని తిలకించారు.

వైభవంగా వేణుగోపాలస్వామి కల్యాణం



స్వామివారికి పట్టు వస్త్రాలను తీసుకొస్తున్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని శ్రీసంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. బుధవారం రాత్రి పట్టణంలో శ్రీవేణుగోపాలస్వామి రుక్మిణి సత్యభామల విగ్రహాల ఊరేగింపు చేసిన అనంతరం ఆలయంలో కల్యాణం నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున శోభాయాత్ర నిర్వహించారు. పూజారులు వెంకటాచార్యులు, వేణుమాధవాచార్యులు, శ్రవణ్‌కుమార ఆచార్యులు ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి, ఎంపీపీ బాలాజీరావు, ఆలయ కమిటీ చైర్మన్‌లు పల్లా మురళి, శ్రీశివాలయం అల్లంకి సత్యనారాయణ, మహేందర్, ప్రకాశ్‌రావు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, రామ్మూర్తి, మాజీ ఎంపీటీసీ పల్లా సురేశ్, ప్రశాంత్, శరత్, కిషోర్ పాల్గొన్నారు.

ఉచిత మెగా దంత వైద్య శిబిరానికి స్పందన



శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌బాబు

సుల్తానాబాద్: మనిషి తరచూ దంత వైద్య పరీక్షలు చేసుకోవాలని సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు సూచించారు. బుధవారం పట్టణంలోని ఇండియన్ పబ్లిక్స్ స్కూల్‌లో తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మణిదీప్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన హరీశ్‌బాబు, ఇండియన్ పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ మాటేటి కృష్ణప్రియతో కలిసి దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మున్సిపాలిటీ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమత, కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు గాజుల రాజమల్లు, బిరుదు కృష్ణ, టీడీఎస్ఏ ఉపాధ్యక్షురాలు డాక్టర్ శ్రీజ గజవెల్లి, దంత వైద్యురాలు మహాలక్ష్మి, డాక్టర్ విగ్నేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆదివరాహస్వామిని దర్శించుకున్న సిర్పూర్ ఎమ్మెల్యే

కమాన్‌పూర్: ప్రముఖ పుణ్య క్షేత్రమైన ఆదివరాహస్వామి ఆలయాన్ని సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు బుధవారం దర్శించుకున్నారు. రాష్ట్రంలో అత్యధిక ఎంపీ సీట్లు గెలవడంతో పాటు, దేశానికి నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనను ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులతో పాటు, బీజేపీ సీనియర్ నాయకులు దండె లక్ష్మీనారాయణ సన్మానించారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత



నిర్మాణాల కూల్చివేతను పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీకాంత్, ఎస్సై ఉదయ్‌కిరణ్

జ్యోతినగర్: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని మేడిపల్లి సెంటర్ రాజీవ్ రహదారి సర్వీసు రోడ్డును ఆనుకుని గ్రీన్‌బెల్ట్‌గా గుర్తించిన స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాల కూల్చివేతను బుధవారం రెండోసారి ప్రారంభించారు. ఈనెల 12న కూల్చివేత ప్రారంభించగా చిరు వ్యాపారుల వినతి మేరకు నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీకాంత్ వారంరోజుల గడువు ఇచ్చిన విషయం విదితమే. అయినప్పటికీ కట్టడాలను తొలగించకపోవడంతో బుధవారం అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్టీపీసీ ఎస్సై ఉదయ్‌కిరణ్, పోలీసు బందోబస్తులో అక్రమ నిర్మాణాల కూల్చివేత ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ రహదారిని ఆనుకున్న గ్రీన్‌బెల్ట్ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలను దుకాణదారులు స్వతహాగా తొలగించి స్థలాలను ఖాళీ చేయాలని సూచించారు. కానీ చాలామంది తొలగించకపోవడంతో కూల్చివేత చేపట్టామని పేర్కొన్నారు. కొంతమంది కోర్టును ఆశ్రయించినట్లుగా వచ్చిన సమాచారంతో ఆయనను వివరణ కోరగా తమకు కోర్టు ద్వారా వచ్చిన ఆదేశాలకు నగరపాలక సంస్థ నుంచి సమాధానాలు అందిస్తామని, అక్రమ నిర్మాణాలను తొలగించాలని సూచించారు. చిరు వ్యాపారాలు చేసుకునే చాలా మంది వారి దుకాణాల తొలగింపును మొదలుపెట్టారు. మున్సిపల్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు. చాలారోజుల నుంచి రోడ్డుపక్కన చిరు వ్యాపారాలు చేసుకుంటున్నాం. ఇలా ఒకేసారి అక్రమ నిర్మాణాలు అని కూల్చివేయడంతో తాము రోడ్డున పడే పరిస్థితులు ఉన్నాయి. రోజంతా పనిచేస్తేనే కుటుంబాలు గడుస్తున్నాయి. తమకు ప్రత్యామ్నాయంగా స్థలాన్ని కేటాయించాలని చిరు వ్యాపారులు కోరుతున్నారు.

పెండింగ్ వేతనాలు ఇప్పించాలి

ఫెర్టిలైజర్‌సిటీ: నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు మూడు నెలలుగా వేతనాలు రాక ఇబ్బంది పడుతున్నామని పెండింగ్ వేతనాలు ఇప్పించాలని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సంఘం బుధవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు వినతిపత్రం అందించారు. ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న స్టాఫ్‌నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్, ఏఎన్‌ఎం, పీహెచ్‌ఎం అకౌంటెంట్ ఔట్‌సోర్సింగ్ స్టాఫ్, ఫార్మసిస్ట్ ఉద్యోగులకు ఏడునెలలుగా పీఆర్‌సీ పెండింగ్ ఉన్నాయని తెలిపారు. నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇప్పించేలా కృషి చేయాలని, ఉద్యోగుల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖమంత్రికి దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఎన్‌హెచ్‌ఎం ఆల్ క్యాడర్ జిల్లా అధ్యక్షుడు ఎల్.సురేశ్‌నాయక్, సీవో, ఎస్‌పీహెచ్‌ఎం జిల్లా ముఖ్య సలహాదారు ఎం.పారిజాతం, అనిత, సునీత, సతీశ్ పాల్గొన్నారు.

నేత్రదానానికి అందరూ ముందుకు రావాలి

కోల్‌సిటీ: నేత్రదానంపై అపోహలు వీడి అందరూ నేత్రదానానికి ముందుకు రావాలని గోదావరిఖని మెడికల్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కజాంపురం రాజేందర్, సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి రాజమొగిలి పిలుపునిచ్చారు. గోదావరిఖని చంద్రశేఖర్‌నగర్‌కు చెందిన కోరె సదానందం అనే మెడికల్ వ్యాపారి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. కాగా ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం అభినందన పత్రం అందజేశారు. ప్రతినిధులు కే.ఎస్.వాసు, బేణిగోపాల్ త్రివేది, కరుణాకర్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

గోదావరిఖని మెడికల్ అండ్ డ్రగ్స్ అసోసియేషన్ ద్వారా సేకరించిన రూ.20వేల నగదును బుధవారం నేత్రదాత కుటుంబానికి అసోసియేషన్ అధ్యక్షుడు కజాంపురం రాజేందర్, ప్రతినిధులు సతీశ్, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. అసోసియేషన్ సభ్యులు చంద్రం, సురేందర్, మొగిలి, తిరుపతి, సాయిరాం, హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడా

పాలకుర్తి: మండలంలోని కన్నాల అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. జాతీయ పోషణ మాసోత్సవాలలో భాగంగా గర్భిణులు, బాలింతలకు, చిన్నారుల తల్లులకు పోషకాహారంపై అంగన్‌వాడీ మండల సూపర్‌వైజర్ విజయ అవగాహన కల్పించారు. చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు శోభారాణి, ఉమ, హేమలత, శారద, స్రవంతి, వసంత, రత్నకుమారి, రజిత పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ, షీటీం సభ్యురాలు స్నేహలత పాల్గొన్నారు.